ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H. 143

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

పంపుటి 14
సంచిక 125

విజయవాడ, నవంబర్ 7, 1973 బుధవారం

4 పేజీలు
16 పైసలు

122798

మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష
మరొక కొత్త సెక్షన్ 9-11-73 నుండి
బాలురకు. బాలికలకు హాస్టలు వసతి గలదు.
శాంతా కాలేజి గుంటూరు. ఫోన్: 21522
పరీక్షలకు 1 నెల ముందు మరొక చివర సెక్షన్ వుంటుంది.

ఉత్సాహవంతులు పాల్గొనండి!
శ్రీరామనవమి సత్యనారాయణ మెమోరియల్ (ప్రదర్శన)
ఆంధ్రప్రదేశ్ వడ్డీ పందెములు!
1974 ఫిబ్రవరి 21 వ తేదీ నుండి గుంటూరులో, ఇసుకలో బండలాగుట, తెనాలి తాలూకా పెదపూడిలో, ఇసుకలో బండలాగుట, చక్రములపట్టు, బండలాగుట, జోక్ పాట్ పందెములు భారీ ఎత్తున 6 పైజీలలో జరుపబడును.
వివరములకు: చదలవాడ వేణుగోపాలరావు (కన్వీనర్) కనకదుర్గపేట గుంటూరు ఫోన్: 27

'అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుని ప్రధాని నిర్ణయించాలి'

తనతో చర్చించిన మొత్తం లెజిస్లేటర్లు, ఇతర నాయకుల కోర్కె ఇదేనని శ్రీ శర్మ ప్రకటన

నెలాఖరులోగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగలదని పునరుద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 6—

ఆంధ్రప్రదేశ్‌లో లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకత్వం గురించి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధియే నిర్ణయించాలని తాను ఇక్కడ జరిపిన చర్చలలో దాదాపుగా మొత్తం కాంగ్రెస్ లెజిస్లేటర్లు, ఇతర నాయకులు కోరారని కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకరదయాళ్ శర్మ నే డిక్కడ ప్రకటించారు.

"వీరి అభిప్రాయాలను నేను శ్రీమతి గాంధికి అందజేస్తాను" అని శ్రీ శర్మ తాను బసచేస్తున్న దిల్‌కుష్ గెస్టుహౌస్ వద్ద వత్రి కలవారితో మాట్లాడుతూ అన్నారు.

లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం మార్పు గురించి వచ్చిన అన్ని ప్రశ్నలకు ఆయన సమాధానంమాటిగాచెప్పకుండా దాటవేశారు. షట్కూత్ర పథకాన్ని పార్టీచే ఆమోదింపజేయడంవరకే తన ప్రస్తుత పర్యటన పరిమితమై వున్నదని శ్రీ శర్మ అన్నారు. అయితే ఈ నెలాఖరులోగానే ప్రజాప్రభుత్వం ఏర్పడగలదని ఆయన పునరుద్ఘాటించారు.

నాయకత్వం సమస్య: రెండు అభిప్రాయాలు

నాయకత్వం సమస్యపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌వాదులలో రెండు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమైనవని మాత్రం శ్రీశర్మ అంగీకరించారు. కొందరు నాయకత్వం మారాలని కోరగా, మరికొందరు ప్రస్తుత నాయకుడే (శ్రీ పి. వి.) కొనసాగాలని కోరారని. అయితే, వారందరు ప్రధాన మంత్రి నిర్ణయానికి బద్ధులమై వుండగలమని హామీ యిచ్చారని శ్రీ శర్మ అన్నారు.

నూతన మంత్రివర్గంలో ప్రజలలో నిష్ఠంక ప్రతిష్ఠ, అభ్యుదయకర విధానాలు అమలు జరగగలిగిన వ్యక్తులు వుండాలని కొందరు కాంగ్రెస్ లెజిస్లేటర్లు సూచించారని ఆయన అన్నారు.

నాయకత్వం కోసం పోటీ పడుతున్నవారు ఎంతమందో సంఖ్య తెల్పడానికి ఆయన నిరాకరించారు. అటువంటి అంచనా వేయడం తన పర్యటన ఉద్దేశంకాదన్నారు. అంతేగాదు, ఈ సమస్య కాంగ్రెస్ పార్టీ ఆంతరంగిక వ్యవహారం అన్నారు. ఈ సమస్య [illegible] కాగలదని, "ప్రధాని నిర్ణయానికి కట్టుబడి వుండగలమని ప్రతి ఒక్కరు హామీ యిచ్చినందున" ఇది సాధ్యమని శ్రీ శర్మ అన్నారు.

తనను కలుసుకున్న పెక్కు మంది కాంగ్రెస్ వాదులు షట్కూత్ర పథకం గురించి తమ అభిప్రాయాలు వెల్లడించారని, పథకాన్ని సక్రమంగా అమలు జరపడానికి తీసుకోదగిన చర్యలు సూచించారని శ్రీ శర్మ అన్నారు.

పథకాన్ని అమలు జరపడంలో సాధ్యమైనంత హెచ్చు స్థాయిలో ప్రజలను కదలించాలని, వారు భాగస్వాములయ్యేటట్టు చూడాలని అన్నారు.

పథకం అమలుకోసం ప్రజల మద్దతు పొందేందుకు తాము నియోజకవర్గాలకు, జిల్లాలకు వెళ్ళి ప్రజలను సమీకరించగలమని పార్టీ లెజిస్లేటర్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు తనకు హామీ యిచ్చారని శ్రీ శర్మ తెలిపారు.

శ్రీ శర్మ తరువాత విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఆయన వెంట ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ కూడా వెళ్ళారు.

లోకంతీరు

"ప్రధాని ఇందిర తమ కార్యాలయానికి గుర్రపు బగ్గీలో వచ్చారట!"

"మరింకేం? మీరు కూడా స్కూటర్ అమ్మేసి గుర్రపు బండి కొనండి. పెట్రోలు ధర పెరిగిందిగా."

ఢిల్లీలో పాక్షికంగా బంద్

న్యూఢిల్లీ, నవంబరు 6— వామపక్షాలు భారత రాజధానిలో తొలిసారిగా ప్రారంభించిన "బంద్", ప్రారంభమైన పెక్కుగంటల తర్వాతకూడా సిటీబస్సులు, ట్రాక్సీలు, ఆటో రిక్షాలు, అనుపత్రులు, అత్యవసర సర్వీసులకు ఎట్టి ఆటంకం కలుగలేదు.

ధరల పెరుగుదలకు నిరసనగా ఎ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు., హెచ్. ఎం. ఎస్., యు. టి. యు. సి. వంటి కార్మిక సంస్థలు "బంద్" పిలుపు ఇచ్చాయి. సాయంత్రం సామూహిక ప్రదర్శనలు కూడా వీరు తలపెట్టారు.

ధరల పెరుగుదల సమస్యపై జనసంఘ్ కూడా ప్రత్యేకంగా సమ్మె పిలుపు ఇచ్చింది. ప్రధాని, కేంద్రమంత్రుల ఇళ్ళ ముందు పికెటింగ్ జరపాలని కూడా నిర్ణయించింది.

బస్సులపై రాళ్ళు విసిరిన సంఘటన ఒక్కటే జరిగింది. ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కొన్ని అనుపత్రులలోని కొందరు డాక్టర్లు, నర్సులు, ఇతర ఉద్యోగులు విధులకు హాజరుకానప్పటికి, అత్యవసర సర్వీసులకు భంగం కలుగలేదని అధికారికంగా ప్రకటించారు.

ఢిల్లీ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన బస్సులు, ట్రాక్సీలు, ఆటో రిక్షాలు నేటి ఉదయం మామూలుగానే తిరిగాయి.

అయితే కొన్ని ప్రాంతాలలో బస్సులను నిలిపివేశారని, ఒక చోట బస్సుపై రాళ్ళు విసిరారని పోలీసులు చెప్పారు.

హోటళ్ళు మామూలుగానే పనిచేశాయి. అయితే, కొన్ని రెస్టారెంట్లు మాత్రం మూసివేశారు.

రాజధానిలో అయిదు తొలి మిల్లులు మూసివేశారని పోలీసు ఐ. జి. తెలిపారు. కొందరు గుంపులు గుంపులుగా వెళ్ళి, షాపులను తెరవకుండా నిరోధిస్తున్నారు.

దర్యాగంజ్‌లో స్కూలు పిల్లలు కొన్ని చోట్ల బస్సులను ఆపివేశారు. జన సమర్థంగా వుండే కాన్నాట్ ప్లేస్‌లో షాపులు, సినిమాలు, రెస్టారెంట్లు మూసివేసినందున నిర్మానుష్యంగా వుంది.

దగ్గరలోనే వున్న జన్‌పథ్ ప్రాంతంలో పెక్కుషాపులు తెరిచే వున్నాయి.

ఉత్తర ఢిల్లీలోని పలుప్రాంతాలలో నీటి సరఫరాకు నేడు రెండవరోజుకూడా పలు

(మిగతా 2వ పేజీలో)

COLLEGE OF
TECHNOLOGY & ENGINEERING
110, సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్
(ప్రభుత్వంచే గుర్తించబడిన)

ఈ దిగువ కోర్సులకు

ఉద్యోగస్తులకు/నిరుద్యోగులకు, పోస్టుద్వారా/స్వయముగా శిక్షణ పొందుటకు ప్రవేశములకు అప్లికేషన్ ఫారముతోసహా ప్రాస్పెక్టస్ ఖరీదు రు. 2. M. O. ద్వారా రు. 2-50.

1 A. M. I. E — స్టూడెంటుషిప్, సెక్షన్ 'A', & 'B'
2 A M I.E T.E (ఎలక్ట్రానిక్స్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M Ae.S I. (ఏరునాటికల్):— పార్టు I, II, & III
4 A.M.I.I Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)
ఈ పైకోర్సులన్నీ B. E. డిగ్రీకి సమానము.
6. A.M.I.A.E. (ఆటోమొబైల్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B
7. L.C.E., L M E., L.E.E. & L.E.C.E :— (ఎన్‌ట్రన్స్ & ఫైనల్)
8. A.M.I.M.I. (మోటార్):— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning (పూర్తిగా ప్రాక్టికల్స్‌తో)

ప్రవేశ అర్హత:— మెట్రిక్, ఇంటర్‌మీడియట్, బి.యస్.సి., ఇంజినీరింగ్ డిప్లొమా మెట్రిక్ కానివారు 8,9 కోర్సులకు అర్హులు.
సౌకర్యములు.— లైబ్రరీ, లేబరటరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి, బాలికలకు, షడ్యూల్డు తరగతులకు స్కాలర్ షిప్పులు

ప్రిన్సిపాల్
B. N. REDDY, B.E., M.I.E
చీఫ్ ఇంజినీర్ (Retd.)



న్యూఢిల్లీలో స్వామి రామతీర్థ శత జయంత్యుత్సవాల సందర్భంలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిర

సాహిత్య అకాడమీ బహుమతులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6— ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో బహుమతులు ఇచ్చే పథకంకింద ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఈ క్రిందివాటికి బహుమతులు ప్రకటించినట్టు కార్యదర్శి శ్రీ వెలుగపల్లి రామానుజరావు నేడు ప్రకటించారు.

ఆధునిక కవిత: శ్రీ బెల్లంకొండ చంద్రమౌళి శాస్త్రి వ్రాసిన "ఋతుపవనం".
నవల: శ్రీ పాలగుమ్మి పద్మరాజు వ్రాసిన "నల్లరేగడి". కథల సంకలనం: కీ. శే. ఘటు బుచ్చిబాబు వ్రాసిన "చైతన్య స్రవంతి".
నాటిక: డాక్టర్ పి. వి. రాజమన్నార్ వ్రాసిన "సర్దార్ పాపడు", సాహిత్య విమర్శ: శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు వ్రాసిన "వసుచరిత్ర సాహిత్య సౌరభం."

ఒక్కొక్క పుస్తకానికి 1116 రూపాయలు బహుమతి లభిస్తుంది. ఇవన్నీ 1968 జనవరి 1972 డిసెంబర్ నెలాఖరు మధ్య ప్రచురితమైన పుస్తకాలు.

వేతనాలలో పెరుగుదలను ఉత్పత్తి అభివృద్ధి ఆధారంగా నిర్ణయించడం వాంఛనీయమని కర్ణాటక గవర్నర్ శ్రీ సుఖాడియా సూచించినట్టు బెంగుళూరు వార్త.

షట్కూత్ర పథకం అమలుకై రాజ్యాంగం సవరణ

వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రతిపాదించనున్నట్టు శ్రీ పంత్ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 6—

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నే డిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, షట్కూత్ర పథకంలో రూపొందించిన "రక్షణల" అమలుకు రాష్ట్రపతికి అధికారం ఇస్తూ రాజ్యాంగంలోని 371 వ నిబంధనను సవరించే బిల్లును ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టనున్నదని తెలిపారు.

శ్రీ పంత్ ఈ మధ్యాహ్నం ఢిల్లీవెడుతూ ఈ విషయం చెప్పారు.

నాన్ గెజిటెడ్ పోస్టులకు, కొన్ని తరగతుల గెజిటెడ్ పోస్టులకు రిక్రూట్‌మెంట్‌ను స్థానికంచేయడం ద్వారా పబ్లిక్ ఎంప్లాయిమెంట్ విషయంలో రక్షణలను గ్యారంటీ చేయడమే ఈ బిల్లు ఉద్దేశం. ముల్కీ నిబంధనలను రద్దుచేయాలని నిర్ణయించిన దృష్ట్యా ఈ బిల్లు అవసరమైనది.

కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శర్మ అంతకు ముందు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్ర నాయకత్వం సమస్యపై భిన్నాభిప్రాయాలు వున్నవని, అయితే నాయకుని ఎన్నిక బాధ్యత ప్రధాని తీసుకుంటుందో, లేదో తాను చెప్పజాలనని అన్నారు.

కార్యాచరణ సమితి, ఘోరం వ్యవహారం

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి కొనసాగుతుందా, రద్దు అవుతుందా? ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం రద్దు అవుతుందా, అవదా? ఈ విషయమై ప్రస్తావిస్తూ శ్రీ శర్మ ఈ సమస్యను తాను చర్చించలేదని తెలిపారు.

"వేచి చూస్తాం" అని శ్రీ పంత్ సమాధానం యిచ్చారు. షట్కూత్ర పథకాన్ని నిన్నటేకదా పార్టీ స్థాయిలో ఆమోదించడం జరిగింది. కాబట్టి, ఇక ఆ విషయపై చర్చను వారికే వదలిపెడదాం అని ఆయన అన్నారు.

కార్యాచరణ సమితి నాయకులు తనను కలుసుకున్నారని, నిన్న వారు ఆమోదించిన తీర్మానాన్ని అందజేశారని శ్రీ శర్మ తెలిపారు. వీరుకూడా నాయకత్వం సమస్యను ప్రధాని నిర్ణయానికే వదలారని ఆయన అన్నారు.

నిన్న రాత్రి తనను కలుసుకున్న 124 మంది ఏ. వి. అనుయాయులు కూడా నిర్ణయాన్ని ప్రధానికే వదలారని శ్రీ శర్మ అన్నారు.

ఇప్పుడే బిల్లును తాము రూపొందిస్తున్నట్టు శ్రీ పంత్ తెలిపారు.

షట్కూత్ర పథకంలో చెప్పినట్టు ట్రిబ్యునల్ ఏర్పడుతుందా అని ప్రశ్నించగా, నూతనంగా ఏర్పడే రాష్ట్ర ప్రభుత్వం ఆ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయడం మంచిదని శ్రీ పంత్ చెప్పారు.

"ఈ పథకం కూడా విఫలమైతే మీరేమి చేయదలచారు" అని ప్రశ్నించగా నవ్వుతూ శ్రీ పంత్" ఇదే మొదటిసారిగా వినబడుతున్న నిరాశాపూర్వకమైన వ్యాఖ్య" అని అన్నారు.

తరువాత శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ శర్మతోను, శ్రీమతి చంద్రశేఖర్‌తోను, శ్రీ పంత్‌తోను 20 నిమిషాలసేపు సంభాషించారు. నాయకత్వ పోటీలో వున్న ముఖ్యులలో ఒకరైన శ్రీ చొక్కారావు కూడా శ్రీ శర్మను కలుసుకున్నారు. శ్రీ శర్మ రెండు ఆప్రిల్ సందర్భాన శ్రీ చొక్కారావును బహూకరించారు.

రాష్ట్రంలో ఆటోరిక్షాల, టాక్సీల ఛార్జీల పెంపు

పెట్రోలుధర పెరిగినదృష్ట్యా ప్రభుత్వంనిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6—పెట్రోల్ ఖరీదు హెచ్చించినందున టాక్సీ, ఆటో రిక్షాల కిరాయిలను పెంచుతూ ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది. కొత్త రేట్ల ప్రకారం మీటర్లు సవరించుకునేందుకు పదిరోజులు గడువిచ్చారు.

కొత్త రేట్ల ప్రకారం టాక్సీకి మొదటి కిలోమీటరు ప్రయాణం చేసినా లేక కనీస కిరాయి అయిన 70 పైసలు చెల్లించాలి. ఆ తరువాత కిలోమీటరు లెక్కకాక కిలోమీటరులో ప్రతి అయిదవ భాగం దూరానికి 14 పైసలు అదనంగా చెల్లించాలి. ఇంతకు ముందు కిలో మీటరుకు 50 పైసలు, తరువాత కిలోమీటరులో ప్రతి పదవ భాగానికి అయిదు పైసలు చెల్లించాల్సివుంది. బండి ఆపుచేసి వుంచితే ప్రతి అయిదు నిముషాలకు 13 పైసలు చెల్లించాలి. ఇంతకు ముందు త్రిత నాలుగు నిమిషాలకు పది పైసలు వుండేది.

ఆటోరిక్షాల రేటును కనీసఛార్జీ, మొదటి కిలోమీటరు ప్రయాణఛార్జి 30 నుంచి 50 పైసలకు పెంచారు. బండి నిలిపివుంచితే మీటరు ఇచ్చినట్టే ప్రతి నాలుగు నిమిషాలకు అయిదుపైసలు చెల్లించాలి. కిలోమీటరుకు మించి ప్రయాణంచేస్తే కిలోమీటరులో ప్రతి అయిదవభాగం దూరానికి ఏడుపైసలు చెల్లించాలి. ఇంతకు ముందు ఏడు పైసలు మీటర్లు వుండని స్టేషనరీ వ్యాగన్స్‌కు

(మిగతా 2వ పేజీలో)

తన పదవి నుంచి నిక్సన్ తప్పుకొనడం తప్పదా?

అమెరికాలో నానాటికి పెరుగుతున్న అశాంతి

వాషింగ్టన్, నవంబర్ 6— అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ తన పదవిలో కొనసాగవలెనా లేదా అన్న అంశంపై తీవ్ర వాదోపవాదాలు చెలరేగుతున్న సమయంలో క్రిందటి వారాంతాన తన విశ్రాంతి కేంద్రమైన కేంప్‌డేవిడ్‌లో మామూలు కంటె ఎక్కువ కాలం గడిపిన పిమ్మట ఆయన నేడు తిరిగి వాషింగ్టన్ వచ్చారు.

రాజకీయ వర్గాలలో, పత్రికా రంగంలో శ్రీ నిక్సన్ వ్యతిరేకులతోపాటు, ఆయన అభిమానులు కూడా ఒక అంశంపై ఏకాభిప్రాయానికి వచ్చారు. వాటర్‌గేట్ వ్యవహారంలో అంతుపొంతూ లేకుండా సాగుతున్న పరిణామాలవల్ల ఆయన పేరు ప్రతిష్ఠలు దెబ్బతినిపోయి, దేశంలో అత్యధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని కోల్పోయినట్టు వారందరు అభిప్రాయపడుతున్నారు.

అయితే, కొందరేమో శ్రీ నిక్సన్ రాజీనామాచేసి, దేశంలో సాధారణ స్థితినెలకొనేటట్టు చూడాలని కోరుతుండగా, ఇతరులు అయన తను సమర్థించుకున్న తీరుగురించి ఎట్టి అపమరికలు లేకుండా విపరించి, కడచిన ఎనిమిది మాసాలుగా ఆయన విషయంలో అలముకొనివున్న అనుమానాలను చిట్టచివరి సారిగా తొలగించడానికి అవకాశంకల్పించే

(మిగతా 2 వ పేజీలో)

నాయకత్వం మారాలని పరిషత్ చైర్మన్ల విజ్ఞప్తి

కడప జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణరెడ్డి, హైదరాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బోజరెడ్డి మినహా 19 మంది జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ శర్మను కలుసుకుని నాయకత్వం మారాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

శ్రీ పి.వి.కి అనుకూలంగా, వ్యతిరేకంగా బల ప్రదర్శన

వివిధ లెజిస్లేటర్ల, ఇతరుల మెమొరాండాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6—శ్రీ పి.వి. నరసింహారావు అనుయాయులు, ప్రతికూలురు తమ తమ బలాలను నేడు కాంగ్రెస్ అధ్యక్షుని వద్ద "ప్రదర్శించారు."

శ్రీ నరసింహారావును బలపరుస్తున్న 124 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్స్ గతరాత్రి కాంగ్రెస్ అధ్యక్షుని కలుసుకుని నాయకత్వంలో మార్పు జరగరాదని సూచించారు.

నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ఇష్టాగోష్ఠి సమావేశంలో శ్రీ నరసింహారావు కొనసాగింపును వ్యతిరేకిస్తూ చేసిన తీర్మానం ప్రతిని నేడు కాంగ్రెస్ అధ్యక్షునికి సమితి కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి నాయుడు సమర్పించారు. అనంతరం సమితికి చెందిన 110 మంది లెజిస్లేటర్స్ కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకుని "తమ బలం ప్రదర్శించారు."

శ్రీ నరసింహారావు నాయకత్వాన్ని దృఢంగా వ్యతిరేకిస్తున్న ఈ తీర్మానంలో నాయకుని ఎన్నిక సమస్య ప్రధానికి వదలివేయాలని సూచించారు. శ్రీ నరసింహారావు మద్దతుదార్లు కూడా తుదినిర్ణయం ప్రధానికే విడిచిపుచ్చారు.

ఈ విధంగా లెజిస్లేటర్లే కాకుండా నాయకత్వానికి పోటీ చేస్తున్నవారు కూడా ప్రధాని నిర్ణయానికే సమస్యను వదలివేశారు.

లెజిస్లేటర్స్, ఇతరుల అభిప్రాయాలు విన్న శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ, తమ అంచనాపై నివేదికను ప్రధానికి సమర్పించగలరని తెలియస్తున్నది. తరువాత పార్టీలోని కొందరు ముఖ్యమైన నాయకులను చర్చల కోసం ఢిల్లీ ఆహ్వానించగలరని తెలుస్తున్నది.

కోస్తా జిల్లాల బలహీన వర్గాల ప్రతినిధుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 6— కోస్తా జిల్లాలలోని బలహీన, అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన రెండువందలమంది కాంగ్రెస్ వాదులు, గత సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మను కలుసుకుని శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వం కొనసాగించాలని కోరారు.

(మిగతా 2 వ పేజీలో)

దక్షిణకోస్తా జిల్లాలకు తుఫాను ప్రమాదం

మద్రాసు, నవంబరు 6— బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఉధృతరూపం ధరించి నేటి ఉదయం 8-30 గంటలకు బందరుకు ఆగ్నేయంగా 750 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది.

అది వాయవ్య దిశగా కదిలే అవకాశం వున్న దృష్ట్యా దాని ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణాజిల్లాలలో రానున్న 24 గంటలలో అప్రమత్తతను భారీ వర్షాలతోపాటు విస్తృతమైన వర్షాలు కురుస్తాయి.

ఈ సమయంలో ఆ జిల్లాలలోని కోస్తా ప్రాంతాలలో గంటకు 65 కిలోమీటర్ల వేగంతో తుఫాను గాలులు వీస్తాయి.

నవంబర్ 8 వ తేదీ గురువారం నుంచి ఆ జిల్లాలలో గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీస్తాయని కూడా సుంగందాక్‌లోని వాతావరణ కార్యాలయం వెల్లడించింది.

ఎస్.ఎస్.సి. పరీక్షలు నవంబర్ 19 నుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 6—ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలు (సప్లిమెంటరీ) నవంబర్ 19 వ తేదీనుంచి ప్రారంభం అవుతాయని అధికారికంగా ప్రకటించారు.

ఆంధ్ర యూనివర్శిటీ సిండికేటు నిర్ణయంపై జిల్లా మున్సిఫ్ ఉత్తర్వు

విశాఖపట్నం, నవంబర్ 6— ఆంధ్ర యూనివర్శిటీ ఆంత్రోపాలజీశాఖ అధిపతి ప్రొఫెసర్ ఎస్. సుబ్బారెడ్డిని సర్వీసునుంచి తొలగించాలని యూనివర్శిటీ సిండికేట్ ఆమోదించిన తీర్మానాన్ని యూనివర్శిటీ అనుమతి పొందకుండా నిరోధిస్తూ విశాఖపట్నం జిల్లా మున్సిఫ్ నిన్నటాత్కాలిక ఉత్తర్వులు జారీచేశారు.





1973 నవంబర్ 7 బుధవారం	1973 నవంబర్ 8 గురువారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సరే కార్తీక శుద్ధ ద్వాదశః రా॥ 11-39 ఉత్తరాభాద్రః రా॥ 2-08 వర్జ్యం: మ॥ 11-27 నుంచి 1-05 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక శుద్ధ త్రయోదశః రా॥ 11-06 రేవతిః రా॥ 2-10 వర్జ్యం: మ॥ 2-09 నుంచి 3-45 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అనంతర కర్తవ్యం

షట్సూత్ర పథకాన్ని నిన్న హైదరాబాదులో శ్రీ శంకర్‌దయాళ్ శర్మ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్‌వాదుల సమావేశంలో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో పాల్గొన్నవారు 342 మంది కాగా, పథకాన్ని వ్యతిరేకించినవారు నలుగురు మాత్రమే.

పైగా, పథకాన్ని ఆమోదించింది కేవలం స్టేట్ రెజిస్లేటర్లు మాత్రమే కాదు. పార్లమెంటు సభ్యులు మాత్రమే కాదు. జిల్లా పరిషత్తుల, జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు కూడా.

అయితే, ఇందుకే సంతోషించరాదు. ఇదివరలో కూడా ఇట్టి పథకాలను ఇదేవిధంగా ఆమోదించడం జరిగింది. అన్నట్లు, వాటిని కేవలం కాంగ్రెస్‌వాదులేకాక, ప్రతిపక్షాలవారు సయితం ఆమోదించడం జరిగింది. అయినా, అవి వివాదాలను తాత్కాలికంగా తప్ప, శాశ్వతంగా పరిష్కరించలేదు.

ఇందుకు కారణం వెనుకటి పథకాలలో దేనినీ చిత్తశుద్ధితోగాని, సమర్థంగాగాని, త్వరితంగా గాని అమలు జరపకపోవడం, ఇంతే తిరిగి జరగరాదు.

నిజానికి, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య వివాదాలకు మూలం ముల్కీ నిబంధనలు కావు, ప్రభుత్వోద్యోగాలు కావు, తెలంగాణా మిగులు నిధులను గురించిన ఫిర్యాదులైనా కావు. కేవలం ఉభయ ప్రాంతాల నాయకులలో, అంతకంటె ముఖ్యంగా ప్రజలలో పెంపొందిన పరస్పర భయసందేహాలే. వాటిని తొలగించలేనంతవరకు ఏ పథకాలైనా [illegible] ఏదైనా ప్రయోజనం [illegible]

భయసందేహాల నివృత్తికి కావలసింది పథకాలకంటె ముఖ్యంగా నాయకత్వం. అది లోపించినందువల్లనే ఆంధ్రప్రదేశ్ అయిదారు సంవత్సరాలుగా అనేక కష్టాలకు, అశేష నష్టాలకు లోనౌతున్నది.

మన ప్రత్యేక పరిస్థితుల కారణంగా మనకు కావలసింది సమర్థమైన నాయకత్వమే కాదు, నీతినిజాయితీలతో కూడిన నాయకత్వమే కాదు, ఉభయ ప్రాంతాల విశ్వాసాభిమానాలను, ప్రేమగౌరవాలను సమానంగా, సమృద్ధంగా పొందగల నాయకత్వం కూడా.

ఈ నాయకత్వం కేవలం కాంగ్రెస్ పార్టీలోని బలాబలాలపై ఆధారపడినట్టిది కారాదు. ఈనాటి రాజకీయాల సరళినిబట్టి కులాభిమానాలు, ప్రాంతీయతత్వాలు, కుట్రలు, కుహకాలు మొదలైనవి నాయకత్వ నిర్ణయంలో ప్రాధాన్యాన్ని వహిస్తున్నాయి. ఇవి పార్టీని ఆకట్టుకొనడంలో చెల్లుతున్నా, ప్రజల గౌరవాన్ని, వారి విశ్వాసాన్ని, వారి సహకారాన్ని సంపాదించడంలో అక్కరకు రాకుండా పోతున్నాయి.

అందువల్ల, మనకు కావలసింది కాంగ్రెసు పార్టీలో బలాబలాల ప్రకారం నిర్ణయించబడగల నాయకత్వం కాదు; అంతకంటె ముఖ్యంగా ఉభయ ప్రాంతాల ప్రజలు సమానంగా హర్షించి, సమానంగా గౌరవించి, సమానంగా అనుసరించగల నాయకత్వం.

ఇదివరకు ఒకటి, రెండు సందర్భాలలో పార్టీ నాయకత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం పార్టీ సభ్యులే ఎన్నుకొనడం సముచితమని, లేకపోతే, ప్రజాస్వామ్య సూత్రాలకే విఘాతం కలగగలదని మేము వ్రాసిన మాట మాకు ఇతరులెవ్వరు జ్ఞాపకం చేయనక్కరలేదు. అయితే, ఇంతకుముందే మేము పేర్కొన్నట్లు, ఇప్పటి సందర్భం ప్రత్యేకమైనట్టిది. రెండు ప్రాంతాల ప్రజల మధ్య పరస్పర భయసందేహాలే ఆ ప్రత్యేక సందర్భాన్ని సృష్టించాయి. అందువల్ల పార్టీ అభిమతాలకంటె ప్రజాభిమతాలకు అధిక ప్రాధాన్య మివ్వాలని మేము భావిస్తున్నాము.

ఉభయ ప్రాంతాల ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల ఆమోద ప్రమోదాలను సమానంగా పొందగల వ్యక్తిని కొత్త నాయకుడుగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఎన్నుకొనగలిగితే, అంతకంటె శుభ పరిణామం మరి వుండదు. కాని, ఇది సాధ్యం కానప్పుడు కొత్త నాయకుని నిర్ణయించవలసిన బాధ్యతను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ! అప్పగించడమే సర్వవిధాల వాంఛనీయం కాగలదు.

"మా వివాద పరిష్కారానికి మీరే ఒక మార్గాన్ని సూచించండి. దాన్ని ఆమోదిస్తాము, అనుసరిస్తాము" అని ఉభయ ప్రాంతాల కాంగ్రెస్‌వాదులు చెప్పినమీదటనే ఏడాది క్రితం శ్రీమతి ఇందిరా గాంధి పంచసూత్ర పథకాన్ని ప్రకటించారు. అయినా, ఉభయప్రాంతాలవారిలో పెక్కు మంది తమ మాటతప్పి, ఆమె పథకాన్ని త్రోసిపుచ్చారు. ఈ అప్రియానుభవం తర్వాత శ్రీమతి ఇందిరా గాంధి "మీ నాయకుని మీరే నిర్ణయించుకొనండి" అని చెప్పవచ్చు అయినా, వెనకటి తప్పును తిరిగి చేయబోమని ఆమెకు నచ్చజెప్పి, కొత్త నాయకుని నిర్ణయించవలసిందిగా ఆమెను కోరాలి. ఇదివరలోవలె ఇప్పుడు కూడా "ప్రధాని నిర్ణయాన్ని కోరి, దాన్ని తు.చ. తప్పకుండా పాటించగల"మన్న ప్రకటనలు వెలువడకపోవడంలేదు. అయితే, ఇదివరలోవలె ఇవి తిరిగి నిలకడలేని మాటలు కారాదు; నత్తిమాటలు, నంగిమాటలు, నంగనాచి మాటలు కారాదు.

హైదరాబాద అల్విన్స్ ఫ్యాక్టరీలో స్కూటర్ల తయారీ

లక్నో కంపెనీలో ఒప్పందంపై సంతకాలు

హైదరాబాద్, నవంబర్ 6— స్కూటర్ల [illegible] ఇండియా, హైదరాబాద్ అల్విన్ మోటర్ వర్క్స్ మధ్య నేడిక్కడ ఒప్పందం కుదిరింది. పై రెండూ పబ్లిక్‌రంగం పరిశ్రమలే.

ఈ ఒప్పందం మేరకు స్కూటర్స్ ఇండియా, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఫ్యాక్టరీకి కావలసిన యంత్రాలను అందజేస్తుంది. కొన్ని విడిభాగాలు అల్విన్స్‌లో తయారు చేస్తారు.

1974 సంవత్సరాంతానికి మొదటి స్కూటర్ తయారు కాగలదని ఆశిస్తున్నారు. ఆ సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యం ఆరు వేల స్కూటర్లు. వచ్చే ఆరు దేశ్ళలో ఈ సంఖ్య 60 వేలకు చేరుతుంటుంది.

ఒప్పందంపై సంతకంచేసిన అల్విన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. ఎస్. చితియా నాలుగు సంవత్సరాలక్రితం అల్విన్ ఫ్యాక్టరీని ప్రభుత్వం చేపట్టినప్పుడు 94 లక్షల రూపాయల నష్టం వచ్చిందని, ఆ తర్వాత నష్టం 55 లక్షలకు తగ్గిందని అన్నారు.

ఇకముందు కంపెనీ లాభాలు సంపాదించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

కాకినాడ మెడికల్ కాలేజిపై ఆంక్షలు

ఎమ్.బి.బి.ఎస్. కోర్సులో విద్యార్థుల ప్రవేశం నిషేధం

విశాఖపట్నం, నవంబర్ 5— ప్రస్తుత సంవత్సరానికి ఎం. బి. బి. ఎస్. కోర్సులో విద్యార్థులను చేర్చుకొనరాదని కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీపై ఆంధ్ర యూనివర్సిటీ నిషేధం విధించింది.

కాలేజీ కడచిన రెండు సంవత్సరాలలో యూనివర్సిటీ నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించనందున సిండికేట్ ఈ నిర్ణయం గైకొన్నదని యూనివర్సిటీ చేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

మెడికల్ కౌన్సిల్ నియమించిన తనిఖీ కమిషన్ నివేదికలోని నిబంధనలను కాలేజి అమలు జరపనందున 110 మందికి మించి విద్యార్థులను చేర్చుకొనరాదని యూనివర్సిటీ అధికారులు మెడికల్ కౌన్సిల్ కూడా లోగడ సూచించివున్నారు.

టాక్సీల చార్జీల పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర్ 5— పెట్రోల్ ధరలు పెరగడంతో దేశంలో టాక్సీ, స్కూటర్ చార్జీలు పెరిగినవి.

టాక్సీల చార్జీలు రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి మేరకు 50 శాతం పెరగగా, స్కూటర్ చార్జీలు 40 నుంచి 50 శాతం పెరిగినవి.

పెట్రోల్ కొరతవల్ల పంపులకు, అధికారులకు కూడా చిక్కులు ఏర్పడినవి.

ఖమ్మం జిల్లా గ్రామంలో రిజర్వు పోలీస్ కాల్పులు

దాడికి గురిఅయిన ఒకరి ప్రాణం కాపాడడానికి

హైదరాబాద్, నవంబర్ 6— ఖమ్మం జిల్లా దామరచెర్ల గ్రామంలో ఏడుగురు నుంచి దాడికి గురి అయిన ఒక వ్యక్తి ప్రాణం కాపాడడానికి ఒక సాయుధ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ మొన్న కాల్పులు జరిపినట్టు అలస్యంగా అందిన అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఎన్. వెంకటేశ్వరరావు అనే వ్యక్తి మరొకనిపై రిజర్వ్‌పోలీస్ దళానికి ఫిర్యాదు చేసి వస్తుండగా ఏడుగురు కర్రలతో అతనిపై దాడిచేశారని, తీవ్రమైన దెబ్బలకు గురై అవుతున్న అతనిని కాపాడడానికిసమీపంలో వున్న పోలీస్ కానిస్టేబుల్ కాల్పులు జరిపాడని తెలుస్తున్నది.

ఆ గ్రామానికి అదనపు దళాలను పంపారు. నలుగురిని నిర్బంధించినట్టుగా అధికారవర్గాలు వెల్లడించినట్టు కొత్తగూడెం నుంచి యు. ఎన్. ఐ. విలేకరి తెలియజేస్తున్నారు.

కిరొసిన్, పెట్రోల్ ధరల పెంపుకు నిరసన

హైదరాబాద్, నవంబర్ 6— భారత కమ్యూనిస్టుపార్టి నగర శాఖ కార్యదర్శులు నేడు శ్రీమతి ప్రేమల మహేంద్ర అధ్యక్షతన సమావేశమై కిరొసిన్, పెట్రోల్ ధరలను పెంచడంవల్ల కేంద్రప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలిపారు.

శ్రీ ఇందూబాయ్‌దేశాయ్

హైదరాబాద్, నవంబర్ 6—ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఇందూభాయ్‌దేశాయ్ నవంబర్ 21వ తేదీన ఢిల్లీవెళ్ళి, నవంబర్ 22 నుంచి 26 వరకు జరిగే గవర్నర్ల సమావేశంలో పాల్గొంటారు. ఆయన తిరిగి 27వ తేదీన హైదరాబాద్ వస్తారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థల సేకరణ: వచ్చే ఏడాది మధ్యలో పూర్తి

విశాఖపట్టణం, నవంబరు 6— విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన భూమిని వచ్చే సంవత్సరం మధ్యంతరానికి సేకరించి, ఫ్యాక్టరీ అధికారులకు అప్పగించడం జరుగుతుంది.

అయితే స్థలసేకరణ కార్యక్రమం ప్రస్తుతం నిర్వహిస్తున్న రెండు యూనిట్లు రోడుగా, మరో రెండు యూనిట్లను ప్రభుత్వం పంజూరు చేస్తేనే ఇది సాధ్యమవుతుందని జిల్లా కలెక్టరు శ్రీ కె. జయధారరెడ్డి పత్రికలవారికి చెప్పారు.

సిబ్బంది కాలనీల నిర్మాణానికి, అనుబంధ పారిశ్రామికవాడ, రైల్వే హార్బరింగ్ యార్డులకు అవసరమైన స్థల సేకరణను అప్పటి నుంచి మరొక ఏడాది పట్టగలదని కూడా ఆయన చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు 2300 హెక్టార్ల భూమి అవసరం అవుతుంది. కాగా, ఇప్పటికి 80 హెక్టార్లు మాత్రం సేకరించారు.

భోపాల్‌లో రెండు దినపత్రికల ప్రచురణ నిలిపివేత

న్యూస్‌ప్రింట్ కొరత ఫలితంగా

భోపాల్, నవంబర్ 5— న్యూస్‌ప్రింట్ కొరతవల్ల ఇక్కడనుంచి వెలువడే హిందీ దినపత్రిక "నవభారత్", ఇంగ్లీషు దినపత్రిక "మధ్యప్రదేశ్ క్రానికల్" నేడు వెలువడలేదు.

తీవ్ర న్యూస్‌ప్రింట్ కొరతవల్ల రెండు దినపత్రికలు ప్రచురించలేకపోయామని ప్రచురణ కర్తలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

నిక్సన్ పదవీ సమస్య

(1 వ పేజీ తరువాయి)

నిమిత్తం ప్రశాంత పరిస్థితిని సృష్టించాలని అభిలషిస్తున్నారు.

ఇటీవలి అమెరికా చరిత్రలో కనివిని ఎరుగని విధంగా ఉత్పన్నమైన ప్రస్తుత రాజకీయ పరిస్థితి ఉపాధ్యక్షుడుగా శ్రీ ఫోర్డ్ అగ్రస్థానంలో శ్రీ జెరాల్డ్ ఫోర్డ్‌ను ఎంపిక చేసిన నామినేషన్‌ను కాంగ్రెసు ఇంత పరకు ధ్రువపరచకపోవడంవల్ల మరింత క్లిష్టతాపాన్ని పొందింది. ఈ సంవత్సరాంతంలోగా శ్రీ ఫోర్డ్ నామినేషన్‌ను ఖాయపరచే అవకాశాలు [illegible]

[illegible] కంటె తక్కువ వ్యవధిలోనే సంపాదించగలరని తాను విశ్వసిస్తున్నట్టు చెప్పారు.

స్వతంత్ర ప్రతిపత్తిగల కొత్త వాటర్‌గేట్ ప్రాసిక్యూటర్‌ను నియమించడానికి కాంగ్రెసు చేస్తున్న ప్రయత్నాలను నిక్సన్ ప్రభుత్వంగట్టిగా ప్రతిఘటిస్తున్నట్టు అయన ఆరోపించారు.

సెనెటర్ కెనెడీ పైఖరి

న్యూయార్క్, నవంబర్ 6— తన పదవికి రాజీనామా చేయాలని ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్‌కు బహాటంగా కోరుతున్న డెమొక్రాట్లు, రిపబ్లికన్‌ల కోవలోకి తాను చేరబోనని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ స్పష్టం చేశారు.

ప్రెసిడెంట్ పదవిలో కొనసాగడమా లేదా అన్న విషయమై తాను వ్యక్తిగతంగా నిర్ణయానికి వచ్చేముందు శ్రీ నిక్సన్ తన పార్టీ అభిప్రాయాన్ని తెలుసుకోవడం మంచిదనుకుంటే అభిప్రాయపడుతున్నట్టు శ్రీ కెనెడీ తెలిపారు. ఈ సమస్యను పాక్షిక దృష్టితో పరిశీలించి పరింత గందరగోళాన్ని సృష్టించడం తగదని అయన హెచ్చరించారు.

సెనెటర్ సాక్స్‌బే ప్రకటిని ఒకరు నిన్న మాట్లాడుతూ ఆయన ప్రకటనను సంపూర్ణహితంగా ఖండించలేకపోయారు. అభిమైన ప్రకటన చేసిన విషయం సెనెటర్‌కు స్పష్టంలేదని మాత్రమే ఆయన చెప్పారు. ఈ గందరగోళం వల్ల శ్రీ సాక్స్‌బే నియామకాన్ని సెనెట్ కమిటీ ధ్రువపరచే అవకాశాలు మరింతగా దెబ్బతిన్నాయి.

తనపై అభిశంసన జరిగే ప్రమాదం నిజంగా రానానంతరపరచు పదవినుంచి తప్పుకొనవలసిన అవసరంలేదని శ్రీ నిక్సన్ భావిస్తున్నట్టు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

రాబర్ బార్క్ సాక్ష్యం

తాత్కాలికపు అటార్నీ జనరల్ రాబర్ట్ బార్క్ నిన్న కమిటీ ముందు సాక్ష్యం చెబుతూ,వాటర్‌గేట్ కేసులో ప్రెసిడెన్షియల్ [illegible]

897 మంది పాక్ ఖైదీల విడుదల

అమృతసర్, నవంబర్ 6— అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ పర్యవేక్షణలో నేడు వాఘా చెక్‌పోస్టువద్ద 897 మంది పాక్ ఖైదీలు స్వదేశానికి వెళ్ళారు. ఈ కార్యక్రమం 25 నిమిషాలలో పూర్తయింది.

నేడు విడుదలైన ఖైదీలలో లెఫ్టినెంట్ కర్నల్ ఎస్. ఎ. రహీం, జాతీయ కర్నల్ హుసేన్, మరి 11 మంది అధికారులు కూడా వున్నారు.

పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి అజీజ్ అహ్మద్, పాకిస్తాన్ పంజాబ్ ముఖ్యమంత్రి మిరాక్ ఖలీద్, పలువురు పాక్ అధికారులు ఖైదీలకు స్వాగతం చెప్పారు.

రాష్ట్రంలో టాక్సీల ఛార్జీల పెంపు

(1 వ పేజీ తరువాయి)

ఇంతకు ముందున్న 70 పైసలకు 90 పైసలు చేశారు.

పొరుగు రాష్ట్రం తమిళనాడులో టాక్సీ రేట్లపై 30 పైసలు, ఆటో రిక్షా రేట్లపై పది పైసలు పెంచారు. (ప్రస్తుత రేట్లు 35 పైసలు) ఢిల్లీలో పోర్టి మీటర్ హెచ్చింపు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు సమానంగానే వుంది.

అయితే, పెట్రోలు ఖరీదు పెరగడంవల్ల పెట్రోలు ఖర్చు కిలోమీటరుకు సగటున చిన్న కార్లకు పదిపైసలు, ఆటోరిక్షాలకు అయిదు పైసలు మాత్రమే పెరుగుతుంది. ఇప్పుడు చేసిన హెచ్చింపు అంతకు రెండు రెట్లు వున్నది.

నాయకత్వ సమస్యపై వివిధ వర్గాల విజ్ఞప్తులు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ నన్నపనేని వెంకటరావుకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించాలని కూడా వారు కోరారు.

ప్రతినిధివర్గం ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీమతి పురకేశం చంద్రశేఖర్‌ను కూడా కలుసుకుని ఇలాంటి విజ్ఞాపనే చేశారు.

రాష్ట్ర బహీన, అల్ప సంఖ్యాక వర్గాల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ మన్నవ జోసెఫ్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

యూత్ కాంగ్రెసు మద్దతు

హైదరాబాద్, నవంబర్ 6— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ పి. వి. నరసింహారావు కొనసాగింపుకు అనుకూలంగా, ప్రతికూలంగా నేడు కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మకు, కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పంతరు మెమొరాండంలు సమర్పించారు.

మొత్తం 21 జిల్లాలకు చెందిన యూత్ కాంగ్రెస్ ప్రతినిధులతోకూడిన ఒక ప్రతినిధివర్గం శ్రీ ఇంద్రసేనరెడ్డి, శ్రీ ఏ.జయకర్ నాయకత్వాన కేంద్ర నాయకులను కలుసుకుని,రాష్ట్రంలో వ్యవసాయ సంస్కరణలను అమలు జరపగల సుస్థిర ప్రభుత్వ స్థాపనకు ప్రస్తుత నాయకుడు శ్రీ పి. వి. నరసింహారావుకు అనుమతించాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

నాయకత్వంలో మార్పు జరగాలని కోరుతున్న చేర్పాటువాద కాంగ్రెస్ నాయకులే ఆంధ్రప్రాంతం ప్రజలకు ఉద్రిక్త కలిగిస్తున్నారు. దాని ప్రస్తుత నాయకుడు రావని వీరు చేర్కొన్నారు.

యూత్ కాంగ్రెస్‌కు విస్తృత ప్రాతినిధ్యం కల్పిస్తూ, అడ్‌హాక్ పి.సి.సి.ని జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేయాలనికూడా కోరారు.

ఢిల్లీ బంద్

(1 వ పేజీ తరువాయి)

సార్లు అంతరాయం కలిగింది. ఢిల్లీ వాటర్ సప్లయి శాఖ ఫుట్పోగులు సమ్మెలో చేరారు.

బాష్పవాయు ప్రయోగం

జనసంఘ్ కార్యకర్తలు నేటి సాయంత్రం రాజస్థాన్ ఎంపోరియం కిటికీ అద్దాలు పగలగొట్టడానికి పాల్పడడంతో కన్నాట్ ప్లేస్ వద్ద పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జీచేసి, బాష్పవాయు ప్రయోగం చేశారు.

జనసంఘ్ కార్యకర్తలు దరిన పెరుగుదలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, దుకాణాలు మూసివేయాలని వత్తిడి చేశారని పోలీసులు చెప్పారు.

ఒక వ్యాన్‌నుంచి పోలీసులను లాగివేయడానికి కూడా ప్రయత్నించారని, అయితే పార్టీ అధ్యక్షులు శ్రీ [illegible]

కొత్త ఇంగ్లీషు పుస్తకాలు

మన దేశం, మన రాష్ట్రాలు

"స్టేట్స్ అఫ్ అవర్ యూనియన్" అనే శీర్షికకింద వెలువడుతున్న పుస్తకాలలో పేర్కొనదగినప్రత్యేకత ఒకటి వున్నది. మనదేశంలోని వివిధ రాష్ట్రాలలో, కేంద్రపాలిత ప్రాంతాలలో ఒక్కొక్కదానినే తీసుకొని, మరీ ఎక్కువ వివరాలలోనికి పోకుండా, అదే సమయంలో దాని సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించగల ఎ ముఖ్య వివరాన్ని పరిచయపెట్టుచూ, ఈ పుస్తకాలు మంచి సమాచారాన్ని అందజేస్తున్నాయి. వీటిని పబ్లికేషన్స్ డివిజన్ (రేడియో, సమాచారశాఖ, భారత ప్రభుత్వం, పాటియాలా హౌస్, న్యూఢిల్లీ—1) ప్రచురిస్తున్నది. ఇందులో కొత్తగా వెలువడిన పుస్తకాలు "పంజాబ్" (రచయిత చేరాసింగ్‌గుప్త, వెల రెండు రూపాయలు), "మహారాష్ట్ర" (రచయిత ఎస్. ఆర్. టికేకర్, వెల 2-25), "గుజరాత్" (సురేష్ కె. దవే, వెల 2-50), "రాజస్థాన్" (ఎం. ఎల్. శర్మ, వెల 2-50), "హిమాచల్ ప్రదేశ్" (హెచ్. సి. సర్వుక్, వెల రెండు రూపాయలు).

ప్రచురణకర్తలు చెప్పినట్టు భారతదేశంలో వ్రాచీనతమమైన, ఉత్తమమైన సంస్కృతికి పంజాబు పుట్టినిల్లు. అది మన వాయవ్యపు సరిహద్దుకు రక్షణశ్రేణి వంటిది కూడా. మహారాష్ట్ర వలుపుట శక్తి కలవారు. సంస్కృతులు, దూరదృష్టి, రాజకీయవేత్తలు జన్మస్థానం. గుజరాత్‌కు సింధు నాగరికతనాటి నుంచి గాంధీ యుగం వరకు మన దేశ చరిత్రలో ప్రముఖ స్థానం వున్నది. రాజస్థాన్ వైశాల్యానికి, శౌర్యానికి మారుపేరు. మధ్య యుగాల భారత చరిత్రలో దానికి గర్వించదగిన స్థానం. ఉన్నత గిరిశిఖరాలలో, పర్వత శిఖరాలలో, కొండ తరియలపై పొలాలలో, కోయల్యాలతో హిమాచల్ ప్రదేశ్ చాలా సుందరమైన ప్రాంతం.

అందువల్ల ఇండియాలోని ప్రతి రాష్ట్రంలోను మెచ్చదగిన, ప్రేమించదగిన ప్రత్యేకత ఏదో వున్నది. ఇవన్నీ కలిస్తేనే ఇండియా అవుతుంది. ఈ సమగ్ర భారత స్వరూపాన్ని పాఠకులు సాక్షాత్కరించుకోవడంలో పబ్లికేషన్స్ డివిజన్ గ్రంథ పరంపర ప్రశంసనీయమైన పాత్ర నిర్వహిస్తున్నది.

జీవవాక్యం

భువనగిరి బస్సుస్టాండు

భువనగిరి బస్సుస్టాండు నాలుగు రోజుల బాబరి. బస్సు స్టాండు చాలా ఏటవాలుగా వుండడంవలన ఇంత పరుగు నాలుగు బస్సులు వాటంతట అవే వెళ్ళి ముందు వున్న హోటల్, పాన్ షాపులను డీ కొన్నాయి ఇద్దరు ప్రయాణీకులకు కూడా గాయాలు తగిలాయి. అయినా మునిసిపల్‌వాళ్ళుగాని. ఆర్. టి.సి. అధికారులుగాని శ్రద్ధ తీసుకోనకపోవడం శోచనీయం. భువనగిరి బస్సుస్టాండును బాగుచేయించగలరని ఆశిస్తున్నాం.

శోధా వెంకటరెడ్డి, సత్తిరెడ్డి.
భువనగిరి బస్సుస్టాండు

[illegible] కొరత

[illegible] ఇంటర్మీడియట్ పుస్తకాలు లభించడంలేదు. చాల జాప్యం జరిగిపోయినది. వెంటనే తెలుగు అకాడమి వారు పుస్తకాలు లభించే ఏర్పాట్లు చేయగలరు. లేకుంటే విద్యార్థులు ఎన్నో ఇక్కట్లకు గురికావలసివుంటుంది. రాష్ట్ర విద్యాశాఖాధికారులు ఈ విషయమై దృష్టి సారించగలరు.

ఆర్. రమేష్‌కుమార్, మిత్రులు,
విద్యార్థులు, పరకాల

రాశిఫలం

7-11-1973 బుధవారం

శ్రీ ప్రమాదీచ సార్థకళ్ళ ద్వాదశి బుధవారం, ఉత్తరాభాద్రానక్షత్రం. ఈ రోజు పుట్టినవారు, నిత్యసంతుష్టులు: ఆశ్రయించినవారికి అభయమిచ్చేవారు.

మేషం: ఆస్తులు అవరంతో సహాయంచేస్తారు. ఉద్యోగాలు నిర్వహిస్తారు. అహంకారంతో వివేకణతావాలి. విద్యార్థులకు బాగా అనుకూలమైన రోజు. విజయం పొందుతారు.

వృషభం: మీరు నిర్వహించవలసిన పనులమీద ఎక్కువ శ్రద్ధ చూపండి. వృత్తిలో ఎదురయిన చిక్కులను తొలగించుకొని, లాభ, గౌరవాలు సంపాదిస్తారు. గౌరవంతో గౌరవాలు పొందుతారు.

మిథునం: అన్ని సంపాదించుకొనే ప్రయత్నాలు ఈరోజు ఫలిస్తవి. తియ్యని మాటలతో, వ్యవహారాలలో గెలుస్తారు. అయినా ఈ ఆందోళన సొంతంగా తొలగుతుంది.

కర్కాటకం: ఈ రోజు శ్రమ యెక్కువ. బంధువులవల్ల అశాంతి పొందుతారు. అవసరమయినంత డబ్బు సమకూరక ఆందోళనపడతారు. సామానులు కొంటారు.

సింహం: ఈరోజు డబ్బు చాలాచింతన వందరగా ఖర్చవుతుంది. స్వజనంతో చిరాకులు పస్తవి. ఎదురు చూచిన బంధువులొస్తారు. వ్యవహారాలలో అశాంతిగా వుంటుంది.

కన్య: ధనాదాయం తృప్తికరంగా ఉండదు. ఈ రోజు మిత్రులతో డబ్బు పేచీలు వస్తవి. పైన పెట్టుకొన్న బాధ్యతలను తృప్తికరంగా నిర్వహించలేరు.

తుల: వృత్తి, వ్యాపారాల విషయంలో సమస్యలు ఎదురౌతవి. ఏ గిరాకీని అంగీకరించాలి, దేనిని వదులుకోవాలి అన్న సమస్య సులభంగాతేలదు. డబ్బు చిక్కులు ఎక్కువ.

వృశ్చికం: ఈ రోజు చాలా ప్రోత్సాహపూరితంగావుంటుంది. సంఘంలో ప్రాముఖ్యం వహిస్తారు. కోర్టు వ్యవహారాలలో గెలుస్తారు. బంధువులతో సంతోషంగా కాలం గడుస్తుంది.

ధనుస్సు: ఆనారోగ్యం చేస్తుంది. జాగ్రత్తగావుండండి. బంధువులతో చికాకులు వస్తవి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకవరలు జరుగుతవి. డబ్బు సమస్యలున్నవుంటవి.

మకరం: ఈ రోజు మీరు వృత్తిలో బాగా అనుకూలత చూస్తారు. ప్రశాంతత, ఆనందం - రెండూ బాగా వుంటవి. యోగ్యులయిన అప్తులను కలుసుకొంటారు.

కుంభం: భూములమీద, జాగ్రమీద డబ్బు ఖర్చుపెట్టుతారు. వృత్తి, వ్యాపారాలు చాలా తృప్తికరంగా సాగుతవి. బట్టలు కొంటారు. బంధువులతో విందులు తింటారు.

మీనం: అనుకొన్న పనులు ప్రయత్నం, శ్రమలేకుండా నెరవేరుతవి. వ్యవహారాలలో విజయం పొందుతారు. అనుకోనివి మిత్రులను కలుసుకొంటారు. డబ్బు సమృద్ధి.

—"మిహిరశ్రీ"

ఇన్‌స్పెక్టర్ విక్రం

"దూరాన వెలుగు"

నాయకత్వ సమస్యపై త్వరలో తుదిచర్చలు

కొందరిని తిరిగి ఢిల్లీకి పిలిపించే అవకాశం

హైదరాబాద్, నవంబరు 6—షట్సూత్ర పథకాన్ని రాష్ట్ర కాంగ్రెసువాదులు ఆమోదించడంలో, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాప్రభుత్వం పునరుద్ధరణకు రంగం సిద్ధమయింది.

నాయకుని ఎన్నిక విషయం ప్రధానికి వదిలివేయాలని, ఇప్పటికే పలువురు నాయకులు నాయకత్వ సమస్యను ప్రధానికి విడిచిపెట్టాలని లెజిస్లేటర్స్‌లోనూ పలువురు కాంగ్రెస్‌వాదులు సూచిస్తున్నారు.

నాయకత్వం సమస్యపై కొందరు రాష్ట్ర నాయకులను తుది చర్చల కోసం ఢిల్లీ పిలిపించనలసిన అవసరం వున్నదని తెలుస్తున్నది.

ప్రజా ప్రభుత్వం నవంబర్ 12 లోగా సాధ్యం కాకపోతే ఈ నెలపర్యంతయినా ఏర్పాటు చేయాలనే ధోరణిని కేంద్ర నాయకత్వం కనబరుస్తున్నట్టు తెలుస్తున్నది.

చర్చలకై పశ్చిమాసియాకు కిసింజర్ పయనం

సూయెజ్ రంగంలో తిరిగి ఏ క్షణంలోనైనా యుద్ధం ప్రజ్వరిల్లగల పరిస్థితి

కయిరో, నవంబర్ 5— అరబ్ రాజధానులతో చర్చలకోసం అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ నేడు రదాత్‌కు బయలుదేరడంతో అరబ్-ఇజ్రాయెలీ సంక్షోభం పరిష్కారానికి జరుగుతున్న కృషికి రంగం వాషింగ్టన్ నుంచి పశ్చిమాసియాకు మారింది.

కిసింజర్ రదాత్ నుంచి తన అరబ్ దేశాల పర్యటన ప్రారంభిస్తారు.

ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణ జరగాలన్న అరబ్‌ల కోరికలపై, యుద్ధవిరమణ ప్రతిష్టంభనను తొలగించలేకపోతే, కొత్తగా యుద్ధం ప్రారంభం కాగలదని ఈజిప్టు, సిరియా, ఇజ్రాయెల్ నేడు హెచ్చరికలుచేసినవి.

కిసింజర్, నిక్సన్‌లతో చర్చలు జరిపిన తరువాత ఇజ్రాయెల్ ప్రధాని గోల్డామీర్, ఈజిప్టు విదేశాంగమంత్రి ఫామి వాషింగ్టన్ నుంచి బయలుదేరారు.

మొరాకోతో చర్చలు ముగిసిన తరువాత కిసింజర్ ట్యునీసియా, ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా సందర్శిస్తారు.

50 మంది సోవియెట్ పరిశీలకులు వచ్చారని, అయితే సమితి శాంతి పరిరక్షణ దళంలో చేరలేదని ఈజిప్టు సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబా ఇబన్ బుఖారెస్ట్‌లో రుమేనియా ప్రధానితో చర్చలు జరిపారు.

సూయెజ్ రంగంలో తిరిగి ఏ క్షణంలో అయినా యుద్ధంప్రజ్వరిల్లగల పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తున్నది. పరిస్థితి మిక్కిలి విషమంగా వున్నదని కయిరో వార్తా పత్రిక అల్‌అహ్రామ్ పేర్కొనింది.

నిన్నటిరోజు అంతా ఈ రంగంలో శతఘ్నులు మోగుతూనే వున్నవని ఈ పత్రిక వ్రాసింది.

ఈజిప్టు, ఇజ్రాయెల్ యుద్ధ విరమణ ఉల్లంఘనల గురించి పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని ఈ పత్రిక పేర్కొన్నది. ఈజిప్టు థర్డ్ ఆర్మీ సూయెజ్ దాటడానికి ప్రయత్నించినట్టు ఇజ్రాయెల్ చేసిన ప్రకటనను ఈ పత్రిక ఖండించింది.

కాశ్మీర్‌లో బ్యాంకు లూటీ

దుండగుల ముఠాచే కాపలాదారు హత్య

శ్రీనగర్, నవంబర్ 6— అనంతనాగ్‌లో నంజాబ్ నేషనల్ బ్యాంకికి చెందిన కాపలాదారుని చంపివేసి కొందరు దుండగులు లక్ష 53 వేల రూపాయలతో పారిపోయారు.

పోలీసులు ఇంతవరకు ప్రస్తుతానికి 15 మందిని పట్టుకొన్నారు. నిందితులను పట్టుకొనడానికి పోలీసు కుక్కలను రప్పించారు.

పారిపోయిన దుండగులను పట్టుకొనడంలో సహాయపడవలసిందిగా నేరం జరిగిన 22 గంటల తరువాత అనంతనాగ్ జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను హెచ్చరించారు.

1969 తరువాత ఇంత బహిరంగంగా ఈ జిల్లాలో దోపిడీ జరగడం ఇది రెండవ ఘటన.

బ్యాంకి కాపలాదారు జగన్నాథ్ మృతదేహం బ్యాంకి భవనం కింది అంతస్తులోని ఒక గదిలో దొరికింది.

దుండగులు తాళాలుపగులగొట్టి, మొదటి అంతస్తులోని ఒక పెట్టెనుంచి నగదు అపహరించినట్టు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్టు పోలీసులు పేర్కొన్నారు.

ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశం

రిట్ పిటిషన్లకు హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, నవంబర్ 5 — కుమారి పి ఉషారాణి, ఇంకా 18 మంది దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు అనుమతించింది. [illegible] కోర్టులో పిటిషనర్ల తరఫున న్యాయవాది బరదువు రద్దు చేయమనడానికి కోరుతూ గుంటూరు, వైద్యశాస్త్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్స్ జారీచేసిన షోకాజ్ నోటీసులను డివిజన్ బెంచ్ ప్రశ్నించింది.

'పెట్రోలు ధర ఇంకా పెంచడం జరుగదు'

శ్రీ వై. బి. చవాన్ వెల్లడి

త్రివేండ్రం, నవంబర్ 6 — సమీప భవిష్యత్తులో పెట్రోలు ధరను ఇంకా పెంచడం జరుగబోదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్నఇక్కడ వెల్లడించారు.

అదనంగా 30 కోట్లు కేంద్రం సహాయం అర్థించిన కేరళ ప్రభుత్వం కోర్కెపై సహాయం చెప్పడానికి ఆయన నిరాకరించారు. క్లుప్తంగా జరిగిన విలేకరుల గోష్ఠిలో శ్రీ చవాన్ పాల్గొన్నారు.

ఆర్. టి. సి. పై అదనపు భారం

హైదరాబాద్, నవంబర్ 6— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మిగిలిన అయిదు నెలలో పెట్రోల్ ధర పెరిగినందువల్ల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అదనంగా 22 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని సంస్థ చైర్మన్ శ్రీ మహమ్మద్ కమాలుద్దీన్ నిన్న ఇక్కడ చెప్పారు.

దీనికితోడు కొనుగోళ్ళపై పెరిగిన అమ్మకపు పన్నువల్ల అదనంగా ఆర్.టి.సి. నాలుగు లక్షల రూపాయలు చెల్లించవలసి వున్నదని ఆయన చెప్పారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెట్రోల్ ధర పెరిగిన దృష్ట్యా ఆర్.టి.సి.కి అదనంగా 80 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని శ్రీ కమాలుద్దీన్ వెల్లడించారు.

వర్గీకృత ప్రకటన

WANTED

మంచి ఉద్యోగవకాశాలున్న టెలిగ్రాఫ్ నిగ్నలర్స్, టెలిఫోన్ ఆపరేటర్లు, టైప్ రైటర్ ఆపరేటర్లు, రేడియోమెకానిక్స్ కోర్సులకు రామచంద్రి, వైఎంసిఎ సెంటర్లలో వెంటనే చేరండి.

వివరాలకు 50 పైసలు పంపండి.

I T. Technology (Recognised)

లీలామహల్‌వద్ద, మాధవరోడ్, వైఎంసిఎ-4.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-II. Editor: Narla Venkateswara Rao

రాష్ట్రసాహిత్య అకాడమీ కొత్త సభ్యులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమికి 1974-78 సంవత్సరాలకు ఈ క్రిందిసభ్యులు కొత్తగా ఎన్నికయారని కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు నేడు ప్రకటించారు.

మూడు విశ్వవిద్యాలయాల తెలుగు శాఖల అధ్యక్షులు: డాక్టర్ బి. రామరాజు, డాక్టర్ జి. ఎస్. రెడ్డి, ప్రొఫెసర్ కె. వి. ఆర్. నరసింహం అకాడమీ ప్రతినిధులు: లలితాకళా అకాడమి నుంచి ఎన్. నరోత్తమరెడ్డి, తెలుగు అకాడమీ నుంచి డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావు, సైన్సు అకాడమీ నుంచి ప్రొఫెసర్ వి. ఎల్. ఎస్. భీమశంకరం.

ఇంకా ఈ క్రింది వారు వారికి 76 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు అకాడమి సాధారణ మండలి సభ్యులుగా ఉంటారు:

శ్రీయుతులు గడియారం వెంకటశేషశాస్త్రి, తుమ్మల సీతారామమూర్తిచౌదరి, దువ్వూరి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, పురిపండా అప్పలస్వామి, వేదుల సత్యనారాయణశాస్త్రి, వానమామలై వరదాచార్యులు, నాయని సుబ్బారావు, జి. జె. సోసయాజి, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, డాక్టర్ బి. గోపాలరెడ్డి, దోనూ భీమన్న, ఎం. కోదండ రామరెడ్డి, డి. రామానుజరావు.

సర్వసభ్య మండలికి 26 మంది ఎన్నిక

హైదరాబాద్, నవంబర్ 6— ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ సర్వసభ్య మండలికి 1974-78 సంవత్సరాలకు 26 మంది ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి శ్రీ ఎం. రామప్పు ఒక ప్రకటన చేశారు.

వారిలో ఆరుగురు జనరల్ స్థానాలకు, 20 స్థానాలకు వివిధ సాహితీ సంస్థలనుంచి ప్రాంతీయ ప్రాతిపదికపై ఎన్నికయ్యారు.

ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల నుంచి ఇద్దరేసి-నలుగురు శ్రీ దాశరథి, డాక్టర్ సి. నారాయణరెడ్డి, శ్రీ పెడిపాటి సుబ్బరామశాస్త్రి, శ్రీపతి శేషాచలం, శ్రీ బి. గురువారెడ్డి, శ్రీ ఎన్. సచ్చిదానందం సాధారణ స్థానాలకు ఎన్నికయ్యారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంతం నియోజకవర్గంలోని వివిధ సాహితీ సంస్థల నుంచి శ్రీయుతులు పేర్వాం జగన్నాథం, కొలిపాక సుధనూదనరావు, ఎన్. వెంకటయ్య, శేషనగిరి విశ్వభద్రాచారి, వేదుగంటి నరసింహాచార్యులు, ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతం నుంచి శ్రీయుతులు అంగర సూర్యారావు, డాక్టర్ టి. వెంకటేశ్వరరావు, వావిలాల సోమయాజులు, [illegible] సూర్యనారాయణమూర్తి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంతంనుంచి శ్రీయుతులు సి.వి.సుబన్న శతావధాని, ఏ.సుబ్రహ్మణ్యం, కె. మునిరెడ్డి, ఎన్. హరిశ్చంద్రరెడ్డి, జి. వీరభద్రారెడ్డి, జంటనగరాలనుంచి శ్రీయుతులు గడియారం రామకృష్ణశర్మ, డాక్టర్ జి.వి. సుబ్రహ్మణ్యం, బోటుకూచి సాంబశివరావు, ప్రవాసాంధ్రుల నియోజకవర్గంనుంచి శ్రీ మోటూరి సత్యనారాయణ, డాక్టర్ ఉప్పల లక్ష్మణరావులు ఎన్నికయారు.

మెట్టతాలూకాలలో గొట్టపు బావుల త్రవ్వకం

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబర్ 6—కొన్నిద్యాంకులు రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థతోడ్పాటుతో భూగర్భ జలవనరులను వుపయోగించుకోడానికి గొట్టపు బావులను త్రవ్వేందుకు లిఫ్టు ఇరిగేషన్ పథకాలను చేపట్టవలసిన అవసరాన్ని గురించి తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. రంగాచారి నొక్కి చెప్పారు.

నీటి వనరుల విషయం గురించి చర్చించడానికి వీజెన్సీ సమితులు మినహా తొమ్మిది మెట్ట ప్రాంతాల సమితుల బి. డి. ఓ. లు, కొంతమంది బ్యాంకి అధికారుల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. ఆ సమావేశంలో ప్రసంగిస్తూ కలెక్టర్ ఈ విషయం చెప్పారు.

సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ శాఖ అధికారులతో సమస్యల సంఘం అవసరపడ్డాయి.

దుర్భిక్షానికి గురయ్యే మెట్ట ప్రాంతాలలో చెంగలనాయుగాక, ప్రత్తిపాడు, తుని తాలూకాలలో గొట్టపు బావులు త్రవ్వడం వల్ల వ్యవసాయదారులకు ఎంతో తోడ్పడుతుందన్నారు. ఇందుకోసం బ్యాంకులు ఇంతకుముందే కొన్ని పథకాలను ఆమోదించాయని చెప్పారు. కొద్దిపాటి భూవసతి కలిగిన సన్నగుడు, అయిదుగురు రైతులకు కలిసి ఋణాలు ఇవ్వాలని కలెక్టరు బ్యాంకి యజమానులకు సూచించారు.

ప్రస్తుతం పనిలేకుండావున్న రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థ సహాయం పొందాలని చెప్పారు.

సమితుల ఋణాలు

పంచాయతీ సమితులు చెల్లించవలసిన ఋణాలను, ఇతర బకాయిలను వెంటనే వసూలుచేయాలని ఇటీవల ఇక్కడ జరిగిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, బి. డి. ఓ.ల సమావేశంలో కలెక్టర్ శ్రీ రంగాచారి చెప్పారు.

జిల్లా స్పోర్ట్స్

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో డిసెంబరు 8, 9 తేదీలలో అటల పోటీలు జరపడానికి జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ నిర్ణయించిందని, వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 13 నుంచి 16 వ తేదీవరకు తమిళనాడులో జరిగే సర్వ అఖిల భారత గ్రామీణ ప్రాంత [illegible] నుంచి క్రీడాకారులను ఎన్నిక చేయవలసిందని ఇటీవల జరిగిన బి.డి.ఓల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోరారు.

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ కార్యక్రమం ప్రోత్సహించడానికి కొత్త పద్ధతులు ఆలోచించవలసిందని ఇటీవల జరిగిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులను, బి.డి.ఓ.లను జిల్లా కలెక్టర్ కోరారు. వచ్చే నెలలో ఆరు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సాకేంద్రాలను నడుపుతామనిచెప్పారు.

మశూచి వ్యాధి నివారణ

మశూచి వ్యాధి నివారణను ఈ నెలలో రాష్ట్రంలో తీసుకునే కార్యక్రమంగురించి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టరు ఎం.సి. అప్పారావు వివరించారు.

జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం పురోగతిని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జి. వెంకటేశ్వరరావు సమీక్షించారు.

"వన్ వే ట్రాఫిక్"

ఇక్కడ ఇటీవల ప్రవేశపెట్టిన "వన్ వే ట్రాఫిక్" విధానాన్ని ఉపసంహరించాలని కోరుతూ రిక్షా త్రయివర్ల సంఘం, పట్టణ పౌరులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆ వినతి పత్రం కాపీలను గవర్నరు సలహాదార్లు శ్రీ హెచ్. వి. సరిన్, శ్రీ వి. కె. రావుకు కూడా పంపించారు.

1969-70 లో ఒక సారి ఈ విధానాన్ని ప్రవేశపెట్టి, ప్రజలనుంచి తీవ్ర అభ్యంతరం రావడంతో ఉపసంహరించుకోవడం జరిగింది.

25 వేలమంది నాన్-బెంగాలీలు

పాకిస్తాన్ రావడానికి అనుమతిస్తారట

ఇస్లామాబాద్, నవంబరు 6— 25000 మంది నాన్-బెంగాలీలను మాత్రమే పాకిస్తాన్ మార్చిడి చేయడంలో తన దేశం రావడానికి అంగీకరించగలదని పాకిస్తాన్ మొన్న ప్రకటించింది.

మాజీ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పాకిస్తాన్‌లో నివసిస్తున్న కుటుంబాలకు చెందిన వారు ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో వున్న వారిలో 27000 మందిని కూడా తాము అనుమతించగలమని పాకిస్తాన్ ప్రకటించింది.

ఢిల్లీ ఒప్పందం కింద 74000 మందిని బంగ్లాదేశ్‌నుంచి తన దేశం రావడానికి పాకిస్తాన్ అంగీకరించింది. నేపాల్‌కు పారిపోయిన 22000 మందిని కూడా పాకిస్తాన్ రావడానికి అనుమతించగలమని ప్రకటించింది.

చెనాబ్ సహాయంతో నిర్మించిన ఇడికిల్లా హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టును చెంచిన మాసు ఆరుట్టలలో ఒకరైన కుటుంబపు పక్క ఈ సీజన్‌లోనే పీటిపట్టం వాణికంగా స్టోరేజి లెవల్‌ను చేసుకొనగలదని ప్రాజెక్టు సమన్వయదారిగారు చెప్పారు.

శ్రీ పంత్‌తో ఆంధ్రసేన నాయకుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6— శ్రీ మేడాల జానకిరాం నాయకత్వాన నలుగురు ఆంధ్రసేన నాయకులు నేటి ఉదయం రాష్ట్రభవన్‌లో కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌తో సుమారు అర్ధగంటసేపు చర్చలు జరిపారు.

మిగిలిన ముగురు నాయకులు శ్రీయుతులు వాలిన సూర్యభాస్కరరావు, జూపల్లి మూడీ దుర్గాప్రసాద్, భాస్కరరావు.

రాష్ట్రాభివృద్ధికి, సహకారోద్యమాలకు ప్రజలు చదువుకొనడానికి సహాయపడడానికి కృషి చేయవలసిందిగా శ్రీ పంత్ వారికి సలహా ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రోద్యమం సందర్భంగా సమైదయిన పెద్దకేసులు అపరిష్కృతంగా వున్నాయని, వాటిలో వున్న వ్యక్తులను హింసిస్తున్నారని ఆంధ్రసేన నాయకులు శ్రీ పంత్‌కు వివరించారు.

అపరిష్కృతంగా వున్న కేసులను ఉపసంహరించుకోనవలసిందిగా తాను రాష్ట్ర ప్రభుత్వానికి సూచించగలనని శ్రీ పంత్ హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఉభయ ప్రాంతాలలోని ప్రజలమధ్య వైరుధ్యాలున్నందున రాష్ట్ర విభజనే ఉత్తమ పరిష్కార మార్గమన్న తన వాదనను ఆంధ్రసేన నాయకులు ప్రస్తావించగా, చర్చల నిమిత్తం తనను ఢిల్లీలో కలవవలసిందిగా మంత్రి వారికి చెప్పారు.

రాష్ట్ర విభజన, సమస్యల పరిష్కారం చర్చకొస్తే, ప్రజలు పోని కలిగిస్తుందని శ్రీ పంత్ వారికి వివరించారు.

పార్వతీపురం కుట్ర కేసు విచారణ

జనవరి 7వ తేదీకి వాయిదా

విశాఖపట్నం, నవంబరు 6— పార్వతీపురం కుట్రకేసుపై ఇక్కడి సెషన్స్ కోర్టులో జరుగుతున్న విచారణ జనవరి ఎనిమిదో తేదీకి వాయిదా పడింది.

నిందితులు నాగభూషణం పట్నాయక్ అనారోగ్య కారణంగా మరి రెండు నెలల వరకు కోర్టు హాజరు కాలేనన్న వైద్యుల నివేదిక కారణంగా సెషన్స్ జడ్జి విచారణను వాయిదా వేశారు.

ప్రస్తుతం చెయిలుమీద వున్న అందరి బెయిలును రద్దుచేయాలన్న ప్రాసిక్యూషన్ పిటిషన్‌ను కూడా అదే రోజుకు వాయిదా వేశారు.

సర్వశ్రీ నాయకులు సత్యమూర్తి, రఘుబాబు పిటిషనులో పార్టీగానుండి నిలకరించగా, సర్వశ్రీ అగ్రి నాయకులు రామసన్యాల్, నాగభూషణం పట్నాయక్, సురేశ్ బోస్, సి. తేజేశ్వరరావు మున్నగువారి తరఫున హాజరుకావడానికి న్యాయవాదులు శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహం, కె. రామకృష్ణారెడ్డి జాయింట్ మెమోరాండం 'ఫైల్' చేశారు.

ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరిగే సందర్భంలో "బాయిలర్ కోర్టు"లను కూడా నిర్వహించవలసిన చోటుకూ, కోర్టుకు హాజరుకావడానికి నిరాకరించిన పరిహారిత తరఫున కూడా ఇరువురు న్యాయవాదులు మెమోరాండం పెట్టారు.

చుక్క లంటుతున్న కూరగాయల ధరలు

మద్రాసులో గృహిణుల ఇబ్బంది

మద్రాసు, నవంబరు 6 — నగరంలో కాయగూరల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. ప్రతి కూరగాయలు కిలో మూడు రూపాయలు తక్కువ అమ్మడంలేదు.

ఆహారధాన్యాలు, ఖర్చుతో రాల ధరల పెరుగుదలతో కృంగిపోతున్న గృహిణులు కూరగాయల, కిరోసిన్ ధరలు పెరగడం వల్ల మరింత ధారమైపోయింది.

హోటళ్లలో సంబారాలు, చెంబరాయలు కిలో 3-50 కు అమ్ముతున్నారు. టామాటోలు, బీన్స్ మరీ ఖరీదుగా వున్నాయి.

పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఛార్జీలు పెరిగిన ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయని వర్తకులు అంటున్నారు.

అమెరికా మంత్రి ఢిల్లీ పర్యటన రద్దు

న్యూఢిల్లీ, నవంబర్ 6—అమెరికా సహాయ విదేశాంగమంత్రి శ్రీ డోనాల్డ్ సిన్స్కీ ఇండియా పర్యటన రద్దులయినట్టు ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయంవర్గాలు తెలియజేశాయి.

క్రిందటివారం వాషింగ్టన్‌లో ఇండియా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్‌ల మధ్య జరిగిన చర్చలు "ఫలవంతమైనవి"గా వున్నట్టు ఉభయ దేశాలు దాదాపు ఒకే రీతిగా ప్రకటించడం కారణంగా శ్రీ సిన్స్కీ ఇండియా పర్యటనను రద్దుచేసికొన్నట్టు ఈ వర్గాలు వివరించాయి.

శ్రీ సిన్స్కీ ప్రస్తుతం డాక్టర్ కిసింజర్‌తో పాటు పశ్చిమ ఆసియాలో పర్యటన జరుపుతున్నారు.

కర్ణాటక ఆహార మంత్రి శ్రీమతి ఇవాన్ తన రాష్ట్రంలో రెండు లక్షలు పైగా జనాభాగల పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టవచ్చునని సూచించినట్టు హుబ్లీ వార్త.

నరసాపురం టీచర్లచే మరల నిరాహారదీక్షలు

12 నుంచి ప్రారంభించడానికి నిర్ణయం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

నరసాపురం, నవంబరు 6— కనిపిస్తున్న రెండు నెలల నుంచి జీతాలు లేని పట్టిన గోదావరి జిల్లా నరసాపురం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విసిగిపోయారు. దూరాంతరం లేక తమ జీతాలను వదవతేదీలోగా చెల్లించేస్థితిలో చేయకుంటే 12 వ తేదీ నుంచి పురపాలక సంఘం కార్యాలయం ఎదుట నిరవధిక రిలే నిరాహారదీక్షలను చేపడుతామని ప్రభుత్వానికి తెలిపారు.

వీరి సమస్యలను ప్రభుత్వం ఆపరిష్కృతంగా మిగల్చడం పట్ల స్థానికులు తమ తీవ్రమైన నిరసనను వెలిబుచ్చుతున్నారు.

సమస్య పరిష్కారమయ్యేలోగా, ఉపాధ్యాయులకు నెల్లాండు నెలాఖరువరకు బకాయి జీతాలను చెల్లించడానికి అత్యావశ్యకంగా రెండులక్షల పదిహేను వేల రూపాయలను పురపాలక సంఘానికి మంజూరు చేయవలసినదిగా మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎస్.ఎస్. రామకృష్ణారావు ప్రభుత్వాన్ని కోరినట్టు తెలుస్తున్నది.

జిల్లెళ్ళమూడి అమ్మ

నరసాపురం నవంబరు 6-"మాతృశ్రీ" జిల్లెళ్ళమూడి అమ్మ ఎనిమిదవ తేదీ రాత్రి ఇక్కడకు చేరి 12 ఉదయం వరకు వుంటారు. రామిరెడ్డి తేదీ సాయంత్రం స్థానిక శ్రీ సి. ఎస్. కళాశాల ఆవరణలో "అమ్మ" దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరుగబోతున్న ఏర్పాట్లను డాక్టరు అంబటి కుచేలాచారి ఆధ్వర్యం పర్యవేక్షిస్తున్నారు.

విమానాల ఛార్జీలు త్వరలో హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబరు 6—పెట్రోల్ ధర పెరిగిపోయిన పరిణామంగా ఇండియన్ ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా సంస్థలపై ఏటా 17 కోట్ల రూపాయల అదనపుభారం పడుతున్నది.

పెట్రోలు ధర పెరిగినందువల్ల ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఏటా పదిన్నర కోట్ల రూపాయలు, ఎయిర్ ఇండియాపై ఏటా తొమ్మిదిన్నర కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు చేయవలసివుంది. ఈ భారాన్ని తగ్గించుకొనడానికి ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ త్వరలో చార్జీలను పెంచనున్నది.

రవి కళా మందిర్ వారి

మాయదారి మల్లిగాడు

రేడియో సంక్షిప్త శబ్దచిత్ర కార్యక్రమం

7-11-73 తేదీన

మ॥ 3-45 లకు

సిలోన్ రేడియోలో వినండి







శ్రీమతి గెంటేల శకుంతలమ్మ కాలేజి,

జగ్గయ్యపేట — కృష్ణా జిల్లా

ప్రథమ బి. కాం., బి. ఏ, తరగతులలో కొద్ది సీట్లు ఖాళీలు వున్నవి

చెంగలు విద్యార్థులు వెంటనే ప్రిన్సిపాల్‌గారిని తక్షణం సంప్రతించండి

— ప్రిన్సిపాల్

ధర్మ అప్పారావు కాలేజీ, నూజివీడు.

మా కాలేజి, ఈ విద్యాసంవత్సరంలో ప్రారంభించబడి అల్పకాలంలో ఖ్యాతి చెందుతున్నది. మాకు ఒక జూనియర్ కాలేజి కెవర్సరు ఇవ్వడానికి చర్యలు కావలెను. అభ్యర్థులు ఆంధ్ర యూనివర్సిటీ నుండిగాని, గుర్తింపబడిన ఇతర యూనివర్సిటీ నుండి పాసయిన ఎం. ఏ. సెకండ్ క్লাస్ (50%) ఎనిమిదవ యోగ్యత కలిగివుండవలెను. భర్తీకాలము ఈ నెల 12 వ తేదీలోగా మాకు పంపుచూ, రాసిలు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారి పంపవలెను.

నూజివీడు, 2-11-73. } (సం) ఎల్లోజు మాధవాచార్యులు, ప్రిన్సిపాలు & కరస్పాండెంట్.

డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు

ఎందుకు నిరాశ?

జీవితం ఆనందంగా అనుభవించండి

మీరు జీవితంలో ముఖ్యమైన సుఖం పొందలేక నిరాశపడుతున్నారా? నిరాశ ఎందనవసరంలేదు. 23 సం॥ల అనుభవము, విశేష కృషితో తయారుచేసిన మందులు వాడండి జీవితం ఆనందంగా గడపండి. నరముల బలహీనతకు అద్భుతమైన చికిత్సావిధానము అవలంబించబడును.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం, అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3.

ఫోను నెం. 74658 [ఆదివారంకూడ తెరచివుంచబడును]

తీవ్రతరమవుతున్న పెట్రోల్ సంక్షోభం

ధర పెరుగుదలవల్ల అమ్మకం తగ్గుదల

న్యూఢిల్లీ, నవంబర్ 6— పెట్రోల్ ఉత్పత్తి చేసే అరబ్ దేశాలు పెట్రోలియం ధరలను 25 శాతం తగ్గించాలని నిర్ణయించడంతో మన దేశంలో పెట్రోల్ సంక్షోభం మరింత తీవ్రం కావచ్చునని తెలుస్తున్నది.

ఇది వరకే దేశం పెట్రోల్ ధరలవల్ల ఇబ్బందిపడుతూ వుంటే, పెట్రోల్ సరఫరా పరిస్థితిలో కాలా పరిణామాల వల్ల పెట్రోలియం, రసాయనాల శాఖ వర్గాలవారు చకితులయారు.

పరిషియన్ సింధుశాఖ దేశాల కాలా నిర్ణయం, ఇండియాకు కూడా వర్తిస్తుందా అన్న విషయం తెలుసుకొనడానికి తమవర్గాల వారు ప్రయత్నిస్తున్నారు.

పెట్రోల్ ధరలను పెంచుతూ ప్రభుత్వం ప్రకటించిన రెండు రోజుల అనంతరం నిన్న దేశంలో పెక్కు ప్రాంతాలలో పెట్రోల్ అమ్మకం బాగా పడిపోయింది.

ఆఫీసులకు వెళ్ళే ఉద్యోగులు టాక్సీలు గాని, ఆటోరిక్షాలుగాని అద్దెకు తీసుకోవడం మానుకుని, వివిధ ప్రాంతాలలో బస్‌స్టాపుల వద్ద పెద్ద పెద్ద క్యూలుగా ఏర్పడ్డారు. కాగా, పెట్రోల్ డీలర్లు తమ దినవారీ అమ్మకాలు 25 నుంచి 40 శాతంవరకు పడిపోయినట్టు ఫిర్యాదు చేశారు.

పెట్రోల్ ధర పెరుగుదలకు నిరసనగా మూడవ రోజున కూడా తలకత్తాలో టాక్సీ డ్రైవర్లు సమ్మె చేశారు.

పుదుచ్చేరిలో టాక్సీలు, ఆటోరిక్షాలు తిరగడం మానివేశాయి. ప్రయాణీకులు అద్దె పెంచడానికి నిరాకరిస్తున్నారు. వారణాసిలో టాక్సీ డ్రైవర్లు కలెక్టరేట్ ముందు టాక్సీలు నిల్వ వుంచారు. ప్రదర్శన జరిపారు.

తమిళనాడు, మహారాష్ట్ర, బీహార్‌లలో మాదిరిగా ఢిల్లీ, జమ్మూ-కాశ్మీర్‌లలోకూడా టాక్సీలకు, ఆటోరిక్షాలకు కొత్త అద్దె రేట్లు నిర్ణయించడం జరిగింది. టాక్సీల రేట్లు 50 శాతం పెరిగాయి. స్కూటర్ల ఛార్జీలు రాజధానిలో 40 శాతం పెరిగాయి.

"ఎస్సో"తో కేంద్రం సంప్రతింపులు

పెట్రోల్ సంక్షోభం ఇలా వుంటగా, కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ అమెరికన్ ఆయిల్ కంపెనీ "ఎస్సో"తో సంప్రతింపులు జరుగుతున్నవి.

మెజారిటీ షేర్లను ప్రభుత్వానికి విక్రయించగలనని "ఎస్సో" చేసిన ప్రతిపాదనపై ఈ చర్చలు కొనసాగుతున్నాయి.

తమ పెట్రోల్ ఉత్పత్తిని 25 శాతం వెంటనే తగ్గించివేయాలని తాజాగా అరబ్ దేశాలు చేస

భార్యాభర్తల మధ్య మరాకరితో చెప్పుకోలేని ఎన్నోరహస్యాలు సమస్యలు వుంటాయి! అవి ఎంతటి సంచలనం కలిగిస్తాయి? వాటికి పరిష్కారం ఏమిటి?

ప్రతి భార్యా భర్తా చూసి తీరవలసిన చిత్రం!

శ్రీకాళేశ్వరీ ఎంటర్‌ప్రైజెస్

వింతకథ

(ఇది యదార్థగాథ)

దర్శకత్వం: వి.ఎస్.బోస్

నిర్మాత: వి. చక్రధరరావు



నాలెడ్జ్ బ్యూరో: అనిత్‌ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్

Veekay

శ్రీనివాస్

వృధానుండి సంపద!

అఖిల భారత పశు వినియోగ సదస్సు

కేసరపల్లి [గన్నవరం :: విజయవాడ]

ఈ నాడు ప్రజలు ఎదుర్కొంటున్న ఆహార, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి పశు వినియోగ కేంద్రాలు అభివృద్ధి కావాలి!

అఖిల భారత స్థాయిలో జరుగుతున్న ఈ సదస్సు ఆంధ్ర ప్రదేశ్‌లో గన్నవరం సమీపములోని కేసరపల్లిలో ఈ నెల 7, 8, 9 తారీఖులలో జరుగుతోంది.

"వృధా నుండి సంపద" అనే ఆశయంతో నిర్వహించబడుతున్న ఈ సదస్సు "పశు వినియోగ" పద్ధతుల గురించి ప్రజలలో కొంత ఆసక్తిని పెంచుతుందని ఆశించవచ్చు.

పశు వినియోగ కేంద్రాలు :

[మన దేశంలో ఆధునిక పశు వినియోగ కేంద్రాలు రెండే రెండు వున్నాయి. ఒకటి ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో, రెండవది ఆంధ్రప్రదేశ్‌లోని కేసరపల్లిలో (గన్నవరం సమీపంలో వుంది.]

పై రెండు కేంద్రాలు పశు సంవర్ధకశాఖ వారిచే నిర్వహించబడుతున్నాయి. ఖాదీ గ్రామోద్యోగ శాఖ వారి ఆధ్వర్యాన చిన్న చిన్న పశు వినియోగ కేంద్రాలు కొన్ని నడుపబడుతున్నాయి.

మృతపశువులను రైతులనుండి తీసుకొని వారికి పరిహారం చెల్లించి ఆ కళేబరాన్ని కోళ్ళకు పశువులకు పోషక పదార్థంగా వినియోగపర్చడమే ఈ కేంద్రాలముఖ్యోద్దేశము.

ఆధునిక కబేళాలు

ఆంధ్రప్రదేశ్‌లో 60 నుండి 70 శాతం మాంసాహారులే ! కానీ, మాంసోత్పత్తికి కావలసిన 'ఆధునిక కబేళాలు' ఒక్కటి కూడా లేదు. అంటే ఆశ్చర్యపడవలసిందే!

ఆధునిక కబేళాలకు, ప్రభుత్వం ఆర్థికంగా సహకరిస్తుంది. దీనికిగాను ఒక కోటి, తొంబయిఅయిదు లక్షలు ప్రభుత్వం గ్రాంట్ చేసింది.

ఈ గ్రాంట్‌ను వాడుకోవలసిన బాధ్యత మునిసిపాల్టీలమీద, కార్పొరేషన్‌లమీదవుంది.

మునిసిపాల్టీవారు కబేళాల దగ్గర పశువులను కొంత సేపు [టాక్స్] వసూలుచేస్తారు. ఈ టాక్స్ ద్వారా వచ్చిన మొత్తాన్ని మునిసిపాల్టీవారు ప్రస్తుత కబేళాలకు వినియోగించి, అభివృద్ధి పరచాలి :

కాబట్టి లక్ష జనాభాగల ప్రతి మునిసిపాల్టీకను ఊళ్ళోని 'కబేళాను' ఆధునికం చేయడానికి పూనుకోవడం ఎంతయినా అవసరం వుంది. మునిసిపాల్టీవారు కబేళాల ఆధునికరణకోసం కొంత పెట్టుబడి పెడితే ప్రభుత్వం కొంత గ్రాంట్సు ఇస్తుంది.

కబేళాలను పల్లెల్లో కూడా ఆధునీకరణ చేయవచ్చు.

ఆధునిక కబేళాలవల్ల "పశువినియోగ పదార్థాల" ఉత్పత్తి పెరుగుతుంది. పశు వినియోగం వల్ల "అనుబంధ పరిశ్రమలు" ఎన్నో అభివృద్ధి చెందుతాయి.

ఇందువల్ల ఇటు ఆహార సమస్య, అటు నిరుద్యోగ సమస్య, పరిష్కారం కావడానికి ఎన్నో అవకాశాలు వున్నాయి.

ఆధునిక కబేళాలంటే ఎలా వుండాలో ఈ వ్యాసంలోని బొమ్మ చూడవచ్చు.



పశువు నుండి వచ్చే ఆదాయం

ఒక మృత పశువునుండి సగటున వచ్చే ఆదాయం ఈ క్రింది విధంగా వుంటుంది.

250 కిలోల పశువు నుండి :

చర్మము	రు. 20
మాంసం పాడి	రు. 40
కొవ్వు	రు. 15
మొత్తం	రు. 75

అదే 350 కిలోల పైనవుంటే పెద్దపశువు అయితే-దు. 150 నుండి రు. 350 వరకు ఆదాయం వస్తుంది.

అఖిల భారత "వృధా నుండి సంపద" మహాసభకు ఇవే మా శుభాకాంక్షలు

ఫుడ్స్, ఫాట్స్ మరియు ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

పుషి బ్రాండ్ కాటిల్ మరియు పౌల్ట్రీఫీడ్స్ తయారుచేయువారు.

పోస్టుబాక్స్ నెం. 15. ట్రంక్‌రోడ్ బాపట్ల గూడెం (ఆంధ్రప్రదేశ్)

అఖిల భారత సదస్సు సందర్భంలో ఇవే మా శుభాకాంక్షలు

భారతి మాన్యూఫాక్చర్ ఇండస్ట్రీస్

"బోసలిస్" స్పెషలిస్ట్స్

విద్యాధరపురం : విజయవాడ.

విజయవాడలో అంత్యాక్షరి పాటల పోటీలు.....

150 మంది యువతీ యువకులు పాల్గొన్నారు!

ముఖ్య అతిథులు... శ్రీయం.మల్లికార్జునరావు, శ్రీ జి.కె.వెంకటేష్



ఫిలింటెక్నాలజీ కోర్సుల ఆవశ్యకత గురించి ఉపన్యసిస్తున్న అధ్యక్షులు శ్రీ వీర్రాజు

*150 మందిలో 45 మంది ఫైనల్స్‌కు వచ్చారు! 45 మంది 3 గంటల సేపు 320 పాటలు... పాడింది పాడకుండా పాడి 18 మంది బహుమతులు పొందారు!

1 — 2 — 3

బహుమతి ప్రదానం చేసిన శ్రీమతి కోకా రత్నమాలతో విజేతలు

మీనా మూవీస్ సమర్పించు నవచిత్ర ప్రొడక్షన్స్ వారి

పసిహృదయాలు

దర్శకత్వం: యం.మల్లికార్జునరావు

నాలెడ్జ్ బ్యూరో: అనిత్‌ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్

నవయుగ

Veekay

నేటి రాత్రి సం. 9-30 లకు విపంచి భారతిలో ఇటీవల విజయవాడలో జరిగిన అంత్యాక్షరి పాటల పోటీ మరియు పసిహృదయాలు చిత్రానికి సంబంధించిన ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.